క్లుప్తంగా

విజయసాయిరెడ్డిని కలిసిన వెన్నా దంపతులు



విజయసాయిరెడ్డిని సన్మానిస్తున్న వెన్నా హనుమారెడ్డి

మార్కాపురం టౌన్: రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వి.విజయసాయిరెడ్డిని తాడేపల్లిలో శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, తర్లుపాడు జెడ్పీటీసీ సభ్యురాలు వెన్నా ఇందిర మర్యాద పూర్వకంగా కలిశారు. విజయసాయిరెడ్డిని సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు చేస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

త్రిపురాంతకం: శ్రీబాలాత్రిపుర సుందరీదేవి, శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయాలను సబ్ కలెక్టర్ రాహుల్ మీనా శుక్రవారం దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. త్రిపురాంతకం ఆలయాలను దర్శించిన ఆయనకు ఆలయాల అర్చకులు విశ్వనారాయణ శాస్త్రి, ప్రసాదశర్మ, ఈఓ చెన్నకేశవరెడ్డిలు సాదర స్వాగతం పలికారు. ఆలయాల్లో అర్చన, అభిషేకం నిర్వహించి ఆశీర్వచనం అందించారు. ఈయన వెంట తహసీల్దార్ వి.కిరణ్, ఆర్ఐ ముకుందహరి, వీఆర్ఓ శివలింగయ్య ఉన్నారు.

ఆరోగ్యశ్రీ అభా కార్డుల పంపిణీ

త్రిపురాంతకం: ఆరోగ్యశ్రీని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పొన్న వెంకటలక్ష్మి పేర్కొన్నారు. త్రిపురాంతకం సచివాలయం వద్ద ఆరోగ్యశ్రీ ఆభా కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, ఉప సర్పంచ్ ఆళ్ల కృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు మోహన్‌దాస్, కొండయ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రేపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గిద్దలూరు రూరల్: పట్టణంలోని శ్రీ వివేకానంద ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన 1983, 85, 88 సంవత్సరాల విద్యార్థులు ఈ నెల 7వ తేదీన పట్టణంలోని వితాసుబ్బరత్నం కల్యాణ మండపం ఆవరణలో గెటు టుగెదర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘ నిర్వాహకులు తులసిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సమాజ సేవలో తమ పాత్రపై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

దాతల సహకారంతో బోరు ఏర్పాటు

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని తూర్పుగంగవరం విద్యుత్ సబ్ స్టేషన్‌లో గ్రామానికి చెందిన గూడా చిన బ్రహ్మారెడ్డి కుమారులు ప్రసాద్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డిలు తమ సొంత నిధులతో బోరు ఏర్పాటు చేయడంపై రైతులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బోరు ఏర్పాటు సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ వై.కాశిరెడ్డి కొబ్బరి కాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

కొనకనమిట్ల: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ సూచించారు. శుక్రవారం మండలంలోని గొట్లగట్టు కేజీబీవీలో బాలికలకు స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎవరికైనా స్పర్శ లేని మచ్చలు ఉంటే తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలు తనిఖీ

మార్కాపురం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. శుక్రవారం మార్కాపురం పట్టణంలోని బాలుర, బాలికోన్నత పాఠశాలలు, మున్సిపల్ హైస్కూల్, ఎలిమెంటరి స్కూల్స్ తదితర 25 ప్రాంతాల్లో ఉన్న 58 పోలింగ్ కేంద్రాలను సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్సై కోటేశ్వరరావు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల కల్పన, బందోబస్తు చర్యలు, ఓటర్లు ఓటు వేసిన అనంతరం బయటకు వచ్చేందుకు తగిన ఏర్పాట్లు, భద్రత తదితర అంశాలను పరిశీలించారు.

ప్రభుత్వ పెన్షనర్ల డైరీ ఆవిష్కరణ

పొదిలి: ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024 డైరీని శుక్రవారం ఆవిష్కరించి తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డికి అందజేశారు. కొత్త సంవత్సరంలో అందరికీ మేలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.బాదుల్లా, మదార్‌వలి, ఎ.వీరారెడ్డి, డీఎల్ నరసింహారావు, చిట్టెంశెట్టి సుబ్బారావు, మోహనరావు, ఎంసీ హెచ్.సుబ్బారావు, బీఆర్‌కే శర్మ, మూసాజాని, బాషా మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం



ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుబ్బారెడ్డి



హెల్త్ కార్డులు చూపుతున్న ఎంపీడీఓ, తహసీల్దార్

త్రిపురాంతకం: ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్షకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కేశినేనిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష-2ని శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన పాలన అద్భుతమన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేసిందన్నారు. ప్రజల ఆర్యోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సుబ్బారెడ్డి తెలిపారు. ఎంపీడీఓ సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్యులు పద్మజ, దినేష్‌కుమార్, షేక్ కాజ మొహిద్దీన్, బ్రహ్మతేజతో పాటు గ్రామ సర్పంచ్ వెంకటనారాయణ, ఎంపీటీసీ శార పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం కోసమే జగనన్న సురక్ష

మార్కాపురం రూరల్: ప్రజల ఆరోగ్యం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎంపీడీవో చందన, తహసీల్దార్ మంజునాథరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పెద్ద నాగులవరం గ్రామంలోని గిరిజన ఆవాసంలో పీఎం జన్‌మన్ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ కార్డులు తీసుకోవాలని సూచించారు. కార్పొరేట్ వైద్యశాలల్లో నాణ్యమైన వైద్య సేవలు ఉచితంగా పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఓ డి.శ్రీనివాసులు, ఏపీఎంలు రమేష్, జీవరత్నం, మెడికల్ ఆఫీసర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీఓ పరిశీలించి వారితోపాటు కలిసి భోజనం చేశారు. నాణ్యతలో రాజీపడవద్దని, విద్యార్థులకు పోషకాహారం అందించాలని సూచించారు.

యర్రగొండపాలెం ఇన్‌చార్జి తాటిపర్తికి సన్మానం



తాటిపర్తిని సన్మానిస్తున్న పుల్లలచెరువు జెడ్పీటీసీ, సర్పంచ్‌లు

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం ఇన్‌చార్జిగా నియమితులైన తాటిపర్తి చంద్రశేఖర్‌కు ఆ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. ఇన్‌చార్జిగా నియమితులైన తర్వాత శుక్రవారం స్వగ్రామం సింగరాయకొండ వచ్చిన తాటిపర్తిని నియోజకవర్గ పార్టీ శ్రేణులతోపాటు యర్రగొండపాలెం నియోజకవర్గ నేతలు గజమాలతో సత్కరించారు. ఈద్గామిట్ట దర్గాలో తాటిపర్తి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం, వైఎస్సార్ సీపీ బలోపేతానికి చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించి యర్రగొండపాలెం ఇన్‌చార్జిగా నియమించడం ఆనందంగా ఉందన్నారు. తనపై సీఎం వైఎస్ జగన్ ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, యర్రగొండపాలెం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పుల్లలచెరువు జెడ్పీటీసీ సభ్యుడు వాక్యనాయక్, శుద్ధకురవ తండా సర్పంచ్ వెంకటేశ్వర్లు నాయక్, పెద్ద పీఆర్సీ తండా సర్పంచ్ బద్దు నాయక్, నెరజాముల తండా సర్పంచ్ పెద్దబాలునాయక్, పాలుట్ల తండా సర్పంచ్ సురేష్ నాయక్, పార్టీ జిల్లా ఎడ్యుకేషనల్ వింగ్ నేత లక్ష్మానాయక్, నారాయణరెడ్డి, నాగేశ్వరరావు నాయక్, సింగరాయకొండ మండల పార్టీ అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి, పార్టీ నాయకులు షేక్ లియాఖత్, జిల్లా మైనారిటీ సెల్ జాయింట్ సెక్రటరీ షేక్ నాషాద్, షేక్ పటేల్, యన్నాబత్తిన కార్తీక్, షేక్ సలీంబాషా, జెట్టి శంకరరెడ్డి, జాన్‌కిషోర్, సవలం కోటేశ్వరరావు, గొడసేరు అనిల్, సోమిశెట్టి సురేష్, రావినూతల అంకయ్య, ముదిరెడ్డి భాగ్యమ్మ, మిట్టపాలెం,వేంపాడుపార్టీనాయకులు, పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈశ్వరమ్మ ఆరాధన మహోత్సవాలు



ఈశ్వరీ మహాదేవికి పూజలు చేస్తున్న భక్తులు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని కొంగలవీడు రోడ్డు ఈశ్వరమ్మ ఆలయంలో 22వ ఆరాధన మహోత్సవాలను శుక్రవారం భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కలశాలు ధరించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి మూలవిరాట్ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు భజన కోలాటం నిర్వహించడంతో ఆకర్షణీయంగా నిలిచింది. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు. అన్నదానం కార్యక్రమాన్ని చేరెడ్డి ఎర్రారెడ్డి, దండెబోయిన రమణ, నరసింహులు, రవికాంత్ యాదవ్‌లు భక్తులకు ఏర్పాటు చేశారు.

రాచర్ల: కంభం మండలం తుడిమెళ్ల పంచాయతీ పరిధి మదారుపల్లెలో ఈశ్వరీదేవి అరాధన మహోత్సవాల శుక్రవారం ఉదయం నుంచి ప్రారంభమయ్యాయి. ఈశ్వరీదేవి అమ్మవారి పట్టు వస్త్రాలు, ప్రత్యేక పూల అలంకరణలు నిర్వహించి అమ్మవారి కుంకుమపూజ, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి అమ్మవారి దర్శనం కోసం అధిక సంఖ్యలో భక్తులు క్యూలో నిలబడ్డారు. భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించి అలయం వద్ద కులుకు భజనలు చేశారు. రాత్రి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో మద్దిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర పూర్తి నాటాకాన్ని ప్రదర్శించారు. ఈశ్వరీదేవి అన్నదాన సత్రంలో భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి 12 గంటలకు ఈశ్వరీదేవి అమ్మవారికి గ్రామోత్సవం అత్యంత వైభోవంగా నిర్వహించారు. అమ్మవారి గ్రామోత్సవాన్ని చూసేందుకు రాచర్ల, కంభం, గిద్దలూరు, బేస్తవారిపేట మండలాలే కాకుండా హైదరాబాదు, కర్నూలు, ఒంగోలు పట్టణాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ ధర్మకర్తలు కాకర్ల చిన్న కాశయ్య, ఈశ్వరయ్య, గోవిందరావు, శ్రీనివాసులు, ఈశ్వరీదేవి అన్నదాన సత్రం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఈశ్వరీ మహాదేవి ఆరాధన ఉత్సవం

దొనకొండ: స్థానిక అడ్డరోడ్డు ఆనంద ఆశ్రమంలో ఈశ్వరీదేవి ఆరాధన ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి తెల్లవారు జామున 5 గంటల నుంచి పంచామృత అభిషేకాలు, అష్టోత్తర శతనామావళి, సామూహిక హారతులిచ్చారు. భక్తులకు భైరవానంద స్వామి తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేశారు.

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



నూతన పింఛన్‌లు పంపిణీ చేస్తున్న ప్రజానాయకులు

పుల్లలచెరువు: పేదల ఆర్థికాభివృద్ధే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మండల ఉపాధ్యక్షుడు ఎల్.రాములు అన్నారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులకు పింఛన్ వర్తింపజేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతోందని, ఇచ్చిన హామీ మేరకు రూ.3 వేలు పింఛన్ సొమ్ము పెంచి మాట నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు. శుక్రవారం సచివాలయ పరిధి-1లో కార్యదర్శి బాలునాయక్ ఆధ్వర్యంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. నూతన పింఛన్‌లు పంపిణీ చేశారు. దేశంలోనే ఎక్కువ పింఛన్ ఇస్తున్న రాష్ట్రాల్లో ఏపీ ఉందని సీనియర్ నాయకులు రఘు అన్నారు. ఎంపీడీవో మరియదాసు, నాయకులు సుందరరావు పాల్గొన్నారు.

ఎంపీ మాగుంట నిధులతో అభివృద్ధి పనులు



నాయుడుపాలెంలో చిల్లచెట్లు తొలగిస్తున్న జేసీబీ

పుల్లలచెరువు: పొలాలకు వెళ్లే రహదారిలో చెట్లు పెరిగి రైతులు పడుతున్న ఇబ్బందులను మండల కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎంపీ తన సొంత నిధులతో జేసీబీని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా మండలంలోని నాయుడుపాలెంలో పొలాలకు వెళ్లే రహదారిలో ఉన్న చిల్లచెట్లను తొలగించే కార్యక్రమాన్ని బీవీ సుబ్బారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏదైనా పంచాయతీలో ఇబ్బందులు ఉంటే జేసీబీని తీసుకెళ్లి పనులు చేయించుకోవాలన్నారు. నాయుడుపాలెం, చాపలమడుగు సర్పంచ్‌లు కోటిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ గాలిరెడ్డి, నాయకులు అచ్చిబాబు, ఆహరోను, రోని పాల్గొన్నారు. గ్రామస్తులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి



విద్యార్థుల నోట్‌బుక్‌లను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఈవో చంద్రమౌళేశ్వరరావు

యర్రగొండపాలెం: విద్యార్థులు సాంకేతికను అందిపుచ్చుకోవాలని డిప్యూటీ డీఈవో చంద్రమౌళేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా 9వ తరగతి చదివే విద్యార్థుల బైజూస్ టాబ్స్‌ను ఆయన పరిశీలించారు. ప్రతి శుక్రవారం బైజూస్ వారం కావాలని, అప్పుడే విద్యార్థులు సాంకేతికత వైపు అడుగులు వేస్తారన్నారు. ఇప్పటి వరకు జరిగిన పాఠాల వీడియోలు చూడటం, టెస్ట్ రాయాలని, ఇవి టాబ్స్ ఆన్‌లైన్‌లో కనబడతాయని వివరించారు. ఇప్పటి వరకు కనీసం 20 వేల నిమిషాల మేరకు సద్వినియోగం చేసుకోవాలని, ఆపై బడిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల నోట్ బుక్స్ పరిశీలించారు. ఆయన వెంట హెచ్ఎంలు పిచ్చిరావు, తిరుమలదేవి, ఉపాధ్యాయులు నందగోపాల్, శేషారావు, సాధిక్, బాల నాయక్, పోలమ్మ ఉన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో సరస్వతి విద్యార్థుల సత్తా



క్రీడాకారులను అభినందిస్తున్న ఏవీ రమణారెడ్డి

తాళ్లూరు (ముండ్లమూరు): జాతీయస్థాయి క్రికెట్ పోటీల్లో శ్రీసరస్వతి విద్యా సంస్థల విద్యార్థులు రాణించడంతో ఆ సంస్థల చైర్మన్ ఏవీ రమణారెడ్డి, డైరెక్టర్స్ గణేష్‌రెడ్డి, శంకరరెడ్డి, హెచ్ఎం శ్రీరామమూర్తిలు వారిని అభినందించారు. ఈ నెల రెండో తేదీన రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ జుంజునాం జిల్లాలోని ఓఓ క్రీడామైదానంలో ఆంద్రారం క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో పాల్గొని విజేతలుగా నిలిచారు. శ్రీసరస్వతి విద్యాలయం విద్యార్థులు వినోద్, దేవేంద్ర, వినయ్, రాజేష్, నరసింహనాయుడు, అనిల్, సుధాకర్‌లు ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపులో కీలక పాత్ర పోషించినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు.

పాపినేనిపల్లిలో వైద్యశిబిరం

అర్ధవీడు (కంభం): జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నాయని ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్‌వలి అన్నారు. మండలంలోని పాపినేనిపల్లిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యశిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సర్పంచ్‌లు అచ్చమ్మ, చేగిరెడ్డి పోతిరెడ్డి, ఎంఈఓ లక్ష్మీనాయక్ పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకా తప్పని సరి

పుల్లలచెరువు: గ్రామాల్లో ఉన్న పశువులకు తప్పని సరిగా గాలికుంటు టీకా వేయించాలని పశువైద్యాధికారి నాగుల్‌మీరా తెలిపారు. పశు విజ్ఞాన బడి కార్యక్రమం మండలంలోని గారపెంట చెంచుగూడెంలో నిర్వహించారు. నాగుల్‌మీరా మాట్లాడుతూ ఈ సమయంలో పశుపోషకులు తప్పని సరిగా గాలికుంటు టీకాను వేయించాలన్నారు. పశువులకు చాలా ప్రయోజనాల ఉన్నాయని, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. గూడెంలో ఉన్న దాదాపు 200 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. సచివాలయ వైద్య సిబ్బంది నాగరాజు, వెంకటేశ్వర్లు నాయక్, హేమసింధు, దీవెనమ్మ, శివానాయక్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు



కబడ్డీ మహిళల టీంతో బూచేపల్లి వెంకాయమ్మ

దర్శి: సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ శుక్రవారం ప్రారంభించారు. స్థానిక జూనియర్ కళాశాల, హైస్కూలు గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి ఆటగాళ్లకు శుభాకాంక్షలుతెలిపారు. మహిళల జట్లు, పురుషుల జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. పోటీలు మూడు రోజులు జరుగుతాయని, పురుషులకు, స్త్రీలకు విడివిడిగా పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు.మొదటిబహుమతి లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతి రూ.75 వేలు, తృతీయ బహుమతి రూ.50 వేలు,నాలుగో బహుమతి రూ.40 వేలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ట్యాబ్‌లు సద్వినియోగం చేసుకోవాలి

పొదిలి: విద్యార్థి దశలోనే సాంకేతిక నైపుణ్యం వృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం 8వ తరగతి నుంచే విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తుందని ఎంఈఓ ఎం.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులు 193 మందికి శుక్రవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కరీమునాబీబీ, విద్యా కమిటీ చైర్‌పర్సన్ అంజలి, పాఠశాల కమిటీ ఎక్స్ అఫీషియో సభ్యులు కల్లం వెంకట సుబ్బారెడ్డి, హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరీముల్లా బేగ్, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ నూర్జహాన్, సచివాలయం కన్వీనర్ జి.చెన్నారెడ్డి, వినోద్, ముల్లా జాకీర్, బీవీ రెడ్డి, ఓబులరెడ్డి పాల్గొన్నారు.

మార్కాపురం: పట్టణంలోని 11వ బ్లాక్ ఎస్సీ బీసీ కాలనీలోని మున్సిపల్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి ఉత్తమ్ కుమార్, హెచ్ఎం హేమలత శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు బైజ్యూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులుఏలియా మండ్లా రామాంజనేయులు, అల్లూరయ్య, నాయక్, అనంతలక్ష్మీ, జ్యోతి, సునీత, సుభాషిణి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు

ముండ్లమూరు: రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు మెరుగైన వైద్యసేవలు అందించనున్నట్లు మండల ప్రత్యేకాధికారి పీవీ రమణ తెలిపారు. మండలంలోని వేముల రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులను రాయితీపై అందించనున్నట్లు తెలిపారు.



బేస్తవారిపేట: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పింఛన్ లబ్ధిదారులు

చేసిన మంచిని మరువొద్దు



కంభం: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నేతలు

బేస్తవారిపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు అండగా నిలిచాయని, చేసిన మంచి మరువవద్దని ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశం హాలులో పెరిగిన పింఛన్లు, నూతన పింఛన్లు పంపిణీ చేశారు. ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా పింఛన్ మొత్తాన్ని పెంచి రూ.3 వేలు చొప్పున లబ్ధిదారులకు అందజేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతోందన్నారు. గతంలో పింఛన్ కావాలంటే నాయకుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఉండేదని, గంటలు, రోజుల తరబడి పంచాయతీ కార్యాలయాల వద్ద వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. నేడు పార్టీలు, కుల మతాలకు అతీతంగా ఇంటి వద్దకే పింఛన్‌ను వలంటీర్లు తీసుకొచ్చి ఇస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలిపించుకోవాలని కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని తెలిపారు. లబ్ధిదారులు, నాయకులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జెడ్పీటీసీ బీవీ రాజయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ టీవీఎస్‌పీ శర్మ, మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామీయా, ఎంపీడీఓ పార్వతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

అర్ధవీడు (కంభం): పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని బోగోలు సర్పంచ్ చేగిరెడ్డి పోతిరెడ్డి అన్నారు. మోహిద్దీన్‌పురం, బోగోలు పంచాయతీ పరిధిలో శుక్రవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పెన్షన్‌ను రూ.3 వేలకు పెంచిన నేపథ్యంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మోహిద్దీన్‌పురం సర్పంచి కందుల రామకృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: 'నిండు నూరేళ్లు చల్లంగా ఉండాలి నాయనా'అంటూ మండలంలోని గనివానిపాడు గ్రామంలో రూ.3 వేలు పింఛన్ అందుకున్న అవ్వాతాతలు, అక్కా, చెల్లెమ్మలు శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సర్పంచ్ పాలూరి లక్ష్మీసాంబ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పింఛను పంపిణీ కార్యక్రమం పండుగలా నిర్వహించారు. ఇచ్చిన హామీ మేరకు పింఛను మొత్తాన్ని రూ.3 వేలు చేసిన వైఎస్ జగన్‌కు రుణపడి ఉంటామని పింఛనుదారులు పేర్కొన్నారు. పింఛను పంపిణీ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ ఆకుమళ్ల పెద్దకాశిం, నాయకులు పాలూరి వెంకటసుబ్బయ్య, పాలూరి కాశయ్య, వలంటీర్లు పాల్గొన్నారు.

వాడీవేడిగా పంచాయతీ సమావేశం



ఎంఈఓలను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

దొనకొండ: గ్రామ పంచాయతీ సమావేశం ఉప సర్పంచ్ ఇమ్రాన్‌ఖాన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, పంచాయతీ కార్యదర్శి పి.కృష్ణమూర్తి మధ్య చర్చలు వాడీవేడిగా జరిగాయి. గ్రామంలో కోతులు, కుక్కలు బెడద ఎక్కువ ఉందని, పిల్లలు, ముసలి వారు ఇంటి నుంచి బయటకు వచ్చే పరిస్థితి లేదని ఏఎంసీ డైరెక్టర్ షేక్ రసూల్ బాషా ఆవేశంతో మాట్లాడారు. స్పందించిన కార్యదర్శి జిల్లా అటవీశాఖ అధికారులకు అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నామని, అనుమతులు వచ్చిన వెంటనే కోతులు, కుక్కలు బెడద లేకుండా చేస్తామన్నారు. యర్రబాలెంలో నీటి సమస్య ఉందని సీపీఎం కార్యదర్శి చిరుపల్లి అంజయ్య సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం సమావేశానికి విచ్చేసిన మండల విద్యాధికారి ఎస్.సాంబశివరావు, ప్రధానోపాధ్యాయులు వీవీ రామాంజనేయులును సన్మానించారు. కో ఆప్షన్ సభ్యులు షేక్ గఫార్, స్థానిక ఎంపీటీసీలు గుంటు అమ్మాజీ అజయ్, తాళ్లూరి లక్ష్మీ నాగేష్, బత్తుల వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

పీఎం జన్-మన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



పథకాల క్యాలెండర్‌ను అందజేస్తున్న ఎంపీడీవో నాగేశ్వరప్రసాద్

యర్రగొండపాలెం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పీఎం జన్-మన్ పథకాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వైవీ నాగేశ్వర ప్రసాద్ అన్నారు. మండలంలోని వీరభద్రాపురం, పాలుట్ల, యర్రగొండపాలెం, మొగుళ్లపల్లి గ్రామ పంచాయతీల్లో నివశిస్తున్న గిరిజన గూడేలను ఆయన శుక్రవారం సందర్శించి పీఎం జన్-మన్ పథకంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఈ పథకంతో చెంచు కుటుంబాలకు పక్కా గృహాలు, అందరికీ మెరుగైన వైద్యం, విద్య, ఇంటింటికీ మంచినీటి సదుపాయం, రోడ్లు లాంటి అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉందని వివరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకంతో లబ్ధి పొందే అవకాశం ఉందని, అందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందజేయాల్సి వస్తుందన్నారు. ఈ సందర్భంగా చెంచులకు జాబ్‌కార్డులు, ఆధార్ కార్డులు, పథకాల క్యాలెండర్లను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంఈవోలు పి.ఆంజనేయులు, మల్లు నాయక్, ఐటీడీఏ ప్రత్యేకాధికారి కె.నాగేశ్వరరావు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ మరియకుమారి, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు ఎం.అరుణకుమారి, హనిమీబాయి, కె.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.